# రక్షా హైబ్రిడ్ టమోట విత్తనాలు ఆవిష్కరణ




రక్ష టమోట విత్తనాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సెవెన్‌రోడ్స్, జూన్ 26, ప్రభాతవార్త:**

శ్రీరామ్ బయోసీడ్స్, జెనిటిక్స్ ఒక నూతన సాంకేతికత ద్వారా అధిక దిగుబడి పెంచు హైబ్రీడ్ రకం రక్ష టమోట విత్తనాలను కడప జిల్లా మైదుకూరు పట్టణంలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి మహేష్ మాట్లాడుతూ బయో సీడ్స్ పరిశోధన కేంద్రం చాలా చురుకుగా నూతన సాంకేతికతను ఉపయోగించి టమోట, బెండా మెరపలతో పాటు అన్ని రకాల కూరగాయలు రైతులకు అధిక దిగుబడిని ఇచ్చు విత్తనాలను తయారు చేశారన్నారు. ఈ కంపెనీ భారతదేశంతో పాటు ఇతర దక్షణ దేశాల్లోని రైతులకు కూడా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో అధికదిగుబడిని ఇచ్చు విత్తనాలను విక్రయిస్తు వారి అవసరాలు తీర్చడంలో రక్షా రకం ముందంజలో ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు, నర్సరీ వ్యాపారరులు రైతులు పాల్గొన్నారు.